నమస్తే తెలంగాణ
ఆదిలాబాద్-నిర్మల్
3 | నిజామాబాద్ గురువారం 2 మే 2024 | ADILABAD NIRMAL

శంకర్‌గూడ చెక్‌పోస్టు తనిఖీ

బేల అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులో రిజిస్టర్లను పరిశీలిస్తున్న రాజేంద్ర విజయ్

జైనథ్, మే 1 : జైనథ్, బేల మండలాల్లో పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు రాజేంద్ర విజయ్ పర్యటించారు. బేల మండలంలోని శంకర్‌గూడ వద్ద చెక్‌పోస్టును తనిఖీ చేశారు. అధికారులకు పలు సూచనలు చేశారు. బేల మార్కెట్‌లో ప్రజలతో మమేకమై ఓటు హక్కు వినియోగంపై ఆరా తీశారు. ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. అంతకు ముందు జైనథ్‌లోని లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జైనథ్ సీఐ సాయినాథ్, జైనథ్ తహసీల్దార్ శ్యాం సుందర్, బేల ఎస్ఐ రాధిక, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కంపోస్ట్ చెత్తతో ఆదాయం సాధించాలి

పీఆర్, ఆర్డీ కమిషనర్ అనిత రామచంద్రన్

కంపోస్ట్ షెడ్డును పరిశీలిస్తున్న పీఆర్, ఆర్డీ కమిషనర్ అనిత రామచంద్రన్

ఇంద్రవెల్లి, మే 1 : గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కంపోస్ట్ షెడ్డులో సేకరిస్తున్న చెత్తతో ఆర్థిక సంపద వచ్చే విధంగా అభివృద్ధి చేయాలని పీఆర్, ఆర్డీ కమిషనర్ అనిత రామచంద్రన్ అన్నారు. బుధవారం మండలంలోని ముత్రూర్ పంచాయతీ పరిధిలోని పల్లె ప్రకృతి వనంతోపాటు కంపోస్ట్ షెడ్డు, డంప్ యార్డును అధికారులతో కలిసి పరిశీలించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో సాయన్న, డీపీవో ఫణిందర్‌రావ్, ఎంపీడీవో భాస్కర్, ఎంపీవో జీవన్‌రెడ్డి, ఈజీఎస్ ఏపీవో జాదవ్ శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కిరాణా షాపులో ప్రచారం చేస్తున్న ఆత్రం సక్కు

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు

బోథ్, మే 1 : ప్రజల్లో కనిపిస్తున్న విశేష ప్రజాదరణతో తన గెలుపు ఖాయమని బీఆర్ఎస్ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు అన్నారు. బుధవారం మండలంలోని బాబెర, మర్లపెల్లి, పట్నాపూర్, పిప్పల్‌ధరి, వజ్జర్ తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు నెలల కాంగ్రెస్ పాలన చూసి ప్రజలు విసిగిపోయారని విమర్శించారు. గత కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారన్నారని చెప్పారు. తెలంగాణ గళం పార్లమెంట్‌లో వినిపించాలంటే బీఆర్ఎస్ పార్టీ గెలవాలని చర్చించుకుంటున్నారని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, జడ్పీటీసీ ఆర్ సంధ్యారాణి, మండల కన్వీనర్ డీ నారాయణ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్‌లు సురేందర్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, అల్లకొండ ప్రశాంత్, ప్రవీణ్, సోలంకి సత్యనారాయణ, రఫీ, వెంకటరమణ గౌడ్, సోంబాయి, ఎస్.వెంకటరమణ, భీమ బుచ్చన్న, డాక్టర్ స్వామి, కంది గంగారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో లొల్లి

● బహిష్కృత నాయకులు వద్దంటూ ఆందోళన ● ప్రజాసేవా భవన్ ఎదుట ధర్నా ● పార్టీకీ రాజీనామాలు చేస్తామంటూ హెచ్చరిక

బహిష్కృత నాయకులను పార్టీలో చేర్చుకోవద్దంటూ ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

ఆదిలాబాద్, మే 1(నమస్తే తెలంగాణ) : పార్లమెంట్ ఎన్నికల ముందు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో వివాదం ముదిరింది. బహిష్కృత నాయకులను తిరిగి పార్టీలోకి తీసుకోవద్దంటూ ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి వర్గీయులు ఆందోళనబాట పట్టారు. మంగళవారం రాత్రి పట్టణంలో బహిష్కృత నేతలైన మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సుజాత, సీనియర్ నాయకుడు సంజీవ్‌రెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేశారు. రెండో రోజు బుధవారం కూడా ఆందోళనలు కొనసాగాయి. కంది శ్రీనివాస్‌రెడ్డికి చెందిన ప్రజాభవన్ ఎదుట ధర్నా చేశారు. ముగ్గురు నాయకులపై ఆరేండ్ల సస్పెన్షన్ కొనసాగించాలంటూ నినాదాలు చేశారు. పార్టీ నాయకుడు గిమ్మ సంతోష్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి కారణమైన వారిని, పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిని అధిష్టానం పెద్దలు ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు. అధిష్టానం తన నిర్ణయం మార్చుకోకపోతే తాము రాజీనామాలు చేస్తామని నాయకులు హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం సమయంలో ఆదిలాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆందోళనలు అధిష్టానానికి తలనొప్పిగా మారాయి. రెండు రోజులుగా నాయకులు ఆందోళన చేస్తున్న హస్తం పార్టీ నాయకులు మాత్రం స్పందించడం లేదు.

ముదిరిన వివాదం

అసెంబ్లీ ఎన్నికల్లో ఆదిలాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్టానం శ్రీనివాస్‌రెడ్డికి టికెట్ ప్రకటించింది. ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సుజాత, సీనియర్ నాయకుడు సంజీవ్‌రెడ్డి తమ పదవులకు, పార్టీకి రాజీనామా చేశారు. సంజవ్‌రెడ్డిని ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో నిలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు ముగ్గురు నాయకులను అధిష్టానం ఆరు సంవత్సరాలపాటు బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. రెండు నెలల కిందట ముగ్గురు నేతలపై పీసీసీ బహిష్కరణ ఎత్తివేయగా కంది శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు మేరకు బహిష్కరణను కొనసాగించారు. మంగళవారం పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమక్షంలో ముగ్గురు నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బుధవారం ముగ్గురు నాయకులు ప్రభుత్వ సలహాదారు నరేందరెడ్డిని కలిసి సన్మానించారు. జిల్లాలో కంది శ్రీనివాస్ రెడ్డి వర్గీయులు బహిష్కృత నాయకులను పార్టీలో చేర్చకోవద్దంటూ ఆందోళనలు చేస్తుండగా, ఆ నాయకులు హైదరాబాద్‌లో అధిష్టానం పెద్దలను కలువడం గందరగోళానికి దారితీసే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

మారని ఆలయ ఏఈవో తీరు

సెలవులో నుంచి రాగానే బిల్లులు

బాసర, మే 1 : బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఏఈవో తీరు మారడం లేదు. బుధవారం ఆలయ కార్యాలయంలో కింది స్థాయి సిబ్బందిని కలుస్తూ లావాదేవీల విషయాలపై ఏఈవో చర్చించినట్లు సమాచారం. ఆలయ ఏఈవో ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 30 వరకు సెలవులో ఉన్నాడు. బుధవారం విధులకు హాజరు కాగానే ఆగమేఘాల మీద ఆలయ బిల్లులను తన కనుసైగల్లో ఉంచాడు. తాను సెలవుల్లో ఉన్న రోజుల్లో ఏ ఒక్క బిల్లు కూడా తన అనుమతి లేకుండా చేయవద్దని కింది స్థాయి సిబ్బంది హుకూం జారీ చేసినట్లు సమాచారం. కాగా.. నిబంధనల ప్రకారం సెలవుల్లో ఉన్నప్పుడు ఎప్పటికప్పుడు బిల్లులు సమర్పించాలని, దానికి ఇన్‌చార్జిని నియమించాల్సిన బాధ్యత ఆలయ ఈవోపై ఉంటుంది. కానీ.. బాసర ఆలయ ఉన్నతస్థాయి అధికారి అయిన ఈవోను కూడా లెక్కచేయకుండా సదరు ఏఈవోనే పూర్తి బాధ్యతలతో బిల్లులు సమర్పిస్తూ అవినీతికి పాల్పడుతున్నాడనే ఆరోపణలున్నాయి.

కొనుగోళ్లు, వీఐపీ విభాగంలో బిల్లులు

పక్షం రోజుల నుంచి ఆలయ ఏఈవో లేకుండా ఎలాంటి బిల్లులు కూడా ఈవోకు సమర్పించలేదు. హుటాహుటిన సెలవులు ముగిసిన అనంతరం రాగానే ఏఈవో బుధవారం ఆలయానికి సంబంధించిన కొనుగోళ్లు, వీఐపీ బిల్లులు, భక్తుల కోసం నిర్వహిస్తున్న మజ్జిగ తదితర బిల్లులు సమర్పించినట్లు సమాచారం.

ఆలయంలో జోరుగా చర్చ

బాసర ఆలయంలో ఏఈవో అవినీతిపై బుధవారం నమస్తే తెలంగాణలో ప్రచురితమైన 'అంతర్గత బదిలీల్లో రాజకీయం' అనే శీర్షికతో వచ్చిన కథనంపై ఆలయంలో సిబ్బందితోపాటు పూజారులు పలు చర్చలు జరుగుతున్నాయి. ఏఈవో అవినీతిపై కథనంతో సిబ్బంది నిజంగానే అవినితి జరిగిందని, ఏఈవోపై చర్యలు తీసుకోవాలని గుసగుసలాడుతున్నారు. బుధవారం వచ్చి రాగానే అందరిని బేదిరిస్తూ మాట్లాడుతూ, కమీషన్‌ల కోసం మండిపడ్డాడని, ఇంకా అవినీతి బయట పడాలని పేర్కొంటున్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

ఎన్నికల విధులపై అవగాహన ఉండాలి

కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

నిర్మల్ టౌన్, మే 1 : ఎన్నికల విధులపై అధికారులు, సిబ్బందికి పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ తెలిపారు. బుధవారం నిర్మల్ పట్టణంలోని సెయింట్ థామస్ పాఠశాలలో ఎన్నికల విధులపై అధికారులకు మాస్టర్ ట్రైనర్లతో రెండవ విడుత అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు ఒక రోజు ముందే సామగ్రి తీసుకొని పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని ఆదేశించారు. పోలింగ్ రోజు ఉదయం 5:30 గంటలకు అన్ని రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో 50 ఓట్లకు మాక్ పోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం సీఆర్సీ ప్రక్రియ చేయాలని తెలిపారు. రెండు గంటలకోసారి ఓటింగ్ శాతానికి సంబంధించిన వివరాలను సెక్టార్ ఆఫీసర్లకు అందజేయాలని తెలిపారు. 17 సీ ఫారం, పీవో డైరీ, తదితర రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈవీఎంలలో సమస్యలుంటే అధికారులకు తెలిపి వెంటనే మార్చాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం వెబ్ కాస్టింగ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈవో రవీందర్ రెడ్డి, అధికారులు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

దేవుళ్ల పేరిట రాజకీయం చేయద్దు

● హామీల అమలులో కాంగ్రెస్, బీజేపీ విఫలం
● మాజీ మంత్రి జోగు రామన్న


ఆదిలాబాద్ పట్టణంలో ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

ఎదులాపురం, మే 1 : కాంగ్రెస్, బీజేపీ పార్టీలు దేవుళ్ల పేరిట రాజకీయాలు చేయడం మానుకోవాలని మాజీ మంత్రి జోగు రామన్న సూచించారు. బుధవారం ఆయన ఆదిలాబాద్ పట్టణంలోని పదో వార్డు, మార్కెట్ ప్రాంతంలో ఇంటింటా, దుకాణాల్లో తిరుగుతూ ప్రచారం చేశారు. గతంలో బీఆర్ఎస్ సర్కారు అమలు చేసిన పథకాలను వివరిస్తూ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. బీజేపీ నాయకులు రాముడు పేరు చెబుతూ ఓట్లు అడుగుతున్నారని, మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి రూ.2 లక్షల రుణమాఫీ విషయంలో దేవుళ్లపై ఓట్టు పెట్టుకుంటున్నారని తెలిపారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ అభ్యర్థిని గెలిపించినా ఆదిలాబాద్‌కు చేసిందేమీ లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ బీసీల గురించి ప్రస్తావించడం హాస్యాస్పదమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ బీసీలకు సీట్లు కేటాయించలేదని, కేంద్ర మంత్రి వర్గంలో బీసీలకు ప్రాధాన్యత లేదని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంతి కేసీఆర్ బీసీ విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలను ప్రారంభించారని, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానించిన ఏకైక వ్యక్తి అని కొనియాడారు. ఆదిలాబాద్‌లో పర్యటించిన ప్రధాని మోదీ బీసీలకు ఎలాంటి హామీ ఇచ్చారో ఎమ్మెల్యే ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. విశ్వకర్మ యోజన పింఛన్లు, బీసీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు ఆలాల అజయ్, సాజిదొద్దీన్, అశోక్ స్వామి, సందా నర్సింగ్, కోవ రవి, ప్రకాశ్, పవన్ నాయక్, ధర్మపాల్, గణేశ్, పందిరి భూమన్న, రామ్‌కుమార్ మహిళా నాయకులు స్వరూప, మమత, పర్వీన్, తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా

పీవో, ఏపీవోల పాత్ర కీలకం

● తప్పులు లేకుండా ఫారంలు నింపాలి
● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, మే 1 : ఎన్నికల నిర్వహణలో పీవో, ఏపీవో, ఓపీవోల పాత్ర కీలకమని పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం పార్లమెంట్ నియోజకవర్గం పీవో, ఏపీవోలకు స్థానిక డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈవీఎం యంత్రాలు, మాక్‌పోల్, పీవో డైరీ, 7ఏ, 7సీ, బుక్‌లెట్ సరిగా నింపి ఎన్నికలను విజయవంతం చేయాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ మొదలు పెట్టాలని, రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్స్ రాకుండా 15 నిమిషాలు వేచిచూసి కచ్చితంగా ఉదయం 5.45 గంటలకు మాక్‌పోలింగ్ ప్రారంభించాలన్నారు. ఎన్నికలను సజావుగా నిర్వహించి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వినోద్ కుమార్ పాల్గొన్నారు.

బయటకు రావద్దు..

రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్పా బయటకు రావద్దని కలెక్టర్ రాజర్షి షా ప్రజలను కోరారు. జిల్లావాసులు కొన్ని జాగ్రత్తలు పాటించి వడదెబ్బ తగలకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. కొబ్బరి నీరు, నిమ్మకాయ, పంచదార, ఉప్పు కలిపిన నీళ్లు తాగాలని ఎండలో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, మంచి నీళ్ల బాటిల్, తలకు క్యాప్ ధరించాలన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం4 గంటల వరకు బయటకు రాకూడదన్నారు.

అభ్యర్థులు ఖర్చుల వివరాలు నమోదు చేయాలి

పార్లమెంట్ ఎన్నికల పోటీ చేసే ప్రతి అభ్యర్థి కచ్చితంగా వారి ప్రచార ఖర్చులకు సంబంధించిన వ్యయ ఖాతాల వివరాలు, ఖర్చులను నిర్ణీత ప్రొఫార్మా పుస్తకంలో పొం దుపర్చాలని బుధవారం జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొ ఫార్మాపుస్తకాన్ని అభ్యర్థి, లేదా ఏజెంట్ వచ్చి వ్యయపరిశీలకుడు ద్వారా తనిఖీ చేయించాలన్నారు. మూడు విడుతలుగా ఈ నెల 2, 6, 10వ తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి తనిఖీ చేయనున్నట్లు వెల్లడించారు. తనిఖీలకు హాజరుకాలేని వారిపై ఐపీసీ సెక్షన్ 171(1) ప్రకారం ఎఫ్ఐఆర్ సంబంధిత కోర్టులో ఫైల్ చేస్తామని పేర్కొన్నారు.

ఉపాధి కూలీ మృతి

బోథ్, మే 1 : మండలంలోని పరుపుల పల్లెకు చెందిన ఆత్రం జంగు(46) బుధవారం మృతి చెందాడు. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్రం జంగు రెండు రోజులుగా ఉపాధి పనులకు వెళ్తున్నాడు. ఎప్పటిలాగే బుధవారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు పని చేసి ఇంటికొచ్చాడు. ఒక్కసారిగా కుప్పకూలి ఆకస్మాత్తుగా కిందపడి మృతిచెందాడు.

పోలీసు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎస్పీ

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల

ముథోల్, మే 1 : ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నామని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల అన్నారు. బుధవారం ముథోల్‌లోని సర్కిల్ పోలీస్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సరిహద్దు ప్రాంతాల్లో నిఘాను మరింత పటిష్టం చేసినట్లు తెలిపారు. అనుమానితులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. వాహనాల తనిఖీలను ఎప్పటికప్పుడు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం రికార్డులను పరిశీలించి ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ముథోల్ సీఐ మల్లేశ్, ఎస్ఐ సాయికిరణ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

మోసపూరిత హామీలతో అధికారంలోకి కాంగ్రెస్

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

నార్నూర్, మే 1 : కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజల సమస్యలు గాలికి వదిలేసిందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కుకు మద్దతుగా బుధవారం నార్నూర్ మండల కేంద్రంతోపాటు బేతాల్‌గూడ, దేవరిగూడ, నాగల్‌కొండ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీలకు చెందిన బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరిని ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనను భారీ మెజార్టీతో ఎలా గెలిపించారో.. ఆత్రం సక్కును కూడా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ మాట్లాడుతూ.. మన కోసం నిరంతరం శ్రమించే ఆత్రం సక్కుకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమ్రం భీం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావ్, నార్నూర్ సహకార సంఘం ఇన్‌చార్జి చైర్మన్ ఆడే సురేశ్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోడసం నాగోరావ్, సర్పంచ్‌ల సంఘం మాజీ మండలాధ్యక్షుడు ఉర్వేత రూప్‌దేవ్, ఎంపీటీసీ జాదవ్ రేణుక, మండలాధ్యక్షుడు మెస్రం హన్మంత్‌రావ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాసీం, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, పక్కనే ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్

నీరు, టెంటు సౌకర్యం కల్పించాలి..

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

సోన్, మే 1 : రైతులకు ఇబ్బందుల్లేకుండా కొనుగోళ్లను నిర్వహించాలని, మార్కెట్‌లో టెంటు, తాగునీటిని అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. బుధవారం సోన్ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలును పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. కొనుగోలుకు సంబంధించిన వివరాలను కేంద్రం నిర్వాహకులకు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మల్లేశ్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

ఆదిలాబాద్ పట్టణంలో మార్కెట్ ప్రాంతంలో మండుటెండలో మాజీ మంత్రి జోగు రామన్న ప్రచారం

ఆటోకు బీఆర్ఎస్ అభ్యర్థి స్టిక్కర్ అంటిస్తున్న మాజీ మంత్రి రామన్న

మండుటెండను లెక్కచేయకుండా..

ఆదిలాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు విజయం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు మండుటెండను సైతం లెక్కచేయకుండా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రచారానికి తొమ్మిది రోజుల గడువు మాత్రమే ఉండడంతో మాజీమంత్రి జోగు రామన్న ఆదిలాబాద్ నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. బుధవారం ఆయన పట్టణంలోని ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు ఐదు గంటల పాటు 44 డిగ్రీల ఎండలను సైతం లెక్కచేయకుండా, పలు వార్డుల్లో ఇంటింటా ప్రచారం చేశారు. పట్టణంలోని ప్రధాన మార్కెట్‌లో ప్రతి దుకాణానికీ వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. ప్రచారంలో మున్సిపాలిటీలోని కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్.